విశాలాంధ్ర గుంటూరు జిల్లా

11న ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధమ మహాసభ

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండలోని సిపిఐ ఆఫీస్ శివయ్య భవన్‌లో ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ కరపత్రాలను బుధవారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ భారత కార్మిక వర్గ మొదటి కేంద్ర కార్మిక సంఘం దేశ వాణిజ్య రాజధాని ముంబై నగరంలో 1920 అక్టోబర్ 31న పురుడుపోసుకుంది. రోజుకు 13 నుండి 14 గంటలు పని చేయించుకుంటూ అరకొర వేతనాలు ఇస్తూ నాటి పాలకులు యజమానులు కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకునేవారు. హక్కుల గురించి అడిగే స్థితి లేదు ఈ దయానియా పరిస్థితులలో ఏఐటీయూసీ కార్మికులకు అండగా ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు కార్మికులకు అండగా ఉంటూ 8 గంటల పని దినాలు కోసం పోరాటాలు చేసి విజయం సాధించిందని, కార్మికులు కనీస వేతనం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందని, అటువంటి కార్మిక సంఘం ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ ఈ నెల 11వ తారీఖున నర్సరావుపేటలో జరుగుతున్న సందర్భంగా వినుకొండ నియోజకవర్గం నుంచి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని బూదాల శ్రీనివాసరావు కార్మికులకు పిలుపునిచ్చారు". ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అప్ప రాజు పవన్ కుమార్, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, గుంటూరు మస్తాన్ వలి, పచ్చి గొర్ల యేసు, సాయి, వెంకటేశ్వర్లు, ఎస్.కె మస్తాన్ వలి, సుబేదార్, యూనిస్, కొప్పెరపు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రం మరింత సమగ్రాభివృద్ధి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మనబడి నాడు-నేడు కార్యక్రమం కింద పాడుబడిన పాఠశాలలను సర్వ హంగులతో తీర్చిదిద్ది బడికి దూరమైన పిల్లల్ని మళ్ళీ బడి బాట పట్టించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే సాధ్యమయ్యిందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య అన్నారు. వై ఏపీ నీడ్స్ వైయస్ జగన్ కార్యక్రమంలో భాగంగా విద్యా సాధికారత-జగనన్నతోనే సాధ్యమని పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో బుధవారం లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం నుంచి హిందూ కాలేజ్ సెంటర్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు విద్యార్థులు భారీ ర్యాలీగా కథం తొక్కింది. ఈ సందర్భంగా పానుగంటి చైతన్య మాట్లాడుతూ రాష్ట్రానికి మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం మరింత సమగ్రాభివృద్ధి చెందుతుందన్నారు. ర్యాలీలో విద్యార్థి విభాగం రీజనల్ కో-ఆర్డినేటర్లు విఠల్, మనోహర్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు వినోద్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు సిరాజ్, నాయకులు గంటి, రవి, బాజీ, జగదీష్, వలి, బంటి, మహేష్, అజయ్, కరీమ్, కిరణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సుమేధలో 'రోగ ముక్తి భారత్'

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధ హై స్కూల్ నందు బుధవారం నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ నాచురో పతి-పూణే వారి సాకారంతో 'రోగ ముక్తి భారత్' అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రిగుణ నేచర్ క్యూర్ హెల్త్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఉమా సుందరి పాల్గొని నాచురోపతి వలన కలుగు ప్రయోజనాలును విద్యార్థులకు వివరించారు. అలాగే నాచురల్ ఆహార పదార్థాలను పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్ర శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KOPPURAVURI LAKSHMI CHAITAN KAMALESH, S/o. K.V.S. PURNA CHANDRA RAO** Residing at Bommarillu Aparments, 5th Floor, Flat No:507. Beside I.D. Hospital ,Hanuman Nagar 2nd line, Amaravathi Road, Guntur, has changed my name to **KOPPURAVURI KAMALESH,** hereafter I will be called as **KOPPURAVURI KAMALESH** for all purposes.

CHANGE OF NAME

I, **VINITHA MADANU** (Old Name), W/o. **PAMISETTI SHOWRI BALASWAMY,** R/o. D.No.4-19, Patibandla Village, Pedakurapadu Mandal, Palnadu District - 522402, Andhra Pradesh, have changed my name to **MADHANU VINITHA**. Hereafter my name is known as **MADHANU VINITHA**.

CHANGE OF NAME

I, **DOPPALAPUDI MALLESWARI** (Old Name), W/o. **DOPPALAPUDI VIKRAM**, R/o. Flat No.201, Veruva Enclave, Vidya Nagar 1st Lane, Guntur - 522006, Guntur District, Andhra Pradesh, have changed my name to **MALEMPATI MALLESWARI**. Hereafter my name is known as **MALEMPATI MALLESWARI.**

CHANGE OF NAME

I, **SHAIK JEEVITHA** (Old Name), W/o. **JOHNY SHAIK,** R/o. Door No.16-171, Bhagath Sing Road, Chilakaluripet, Palnadu District - 522616, Andhra Pradesh, have changed my name to **SHAIK FIRDOSE BANO.** Hereafter my name is known as **SHAIK FIRDOSE BANO.**

జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు పారదర్శకంగా సమర్ధవంతంగా అందించేందుకు కృషి చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 68వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ కవాతు మైదానంలో కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెరేడ్ కమాండర్ రాఘవేంద్ర రావు ఆధ్వర్యంలో సాయుధ పోలీస్ దళాలు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహానికి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీ జీ పార్ధసారధి, జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అడిషనల్ ఎస్పీలు కే.సుప్రజ, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు (క్రైమ్), ఎమ్మెల్సీలు లక్ష్మణ్ రావు, చంద్రగిరి ఏసురత్నం, శాసన సభ్యులు మహమ్మద్ ముస్తఫా, మద్దాలి గిరిధార రావు, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి, మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందేశమిచ్చారు. జిల్లాలో శాఖల వారీగా అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఔనత్యం, తెలుగు బాష గొప్పదనంపై జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

పొట్టి శ్రీరాములు త్యాగాన్ని మరువలేము

విశాలాంధ్ర-గుంటూరు : అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని మరువలేమని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మార్కెట్ సిగ్నల్స్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి సౌపాటి రత్నం, నిశంకరరావు అమర్నాథ్, కొండెపు శేఖర్, బండ్లమూడి మధు, సోములు, బాలయ్య, రామారావు, నల్లమేక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేషనలిస్ట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మనారిటీ విభాగ నేషనల్ వైస్ చైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రఫీ బేగ్, సి.రాధాకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

తాడేపల్లిలో: తాడేపల్లి వైసీపీ కార్యాలయం ఎదుట బుధవారం వైసీపీ ఎంటీఎంసీ నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో ఆధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేమారెడ్డి, వైసీపీ నేతలు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి రెడ్డి రామకృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ల ఎండి గోరె బాబు, సింకా గంగాధర్ రావు, మాజీ ఎంపీటీసీ గోగుల శ్రీను, వైసీపీ నాయకులు యూ.కళ్యాణ్, పి.సుబ్బారావు, శ్రీనివాస్ రాజు, బాల కోటయ్య, తాతరావు, జి.అంజిబాబు, రోడ్డా ఎలీషా, పి.బాబు, మధు, కుమారి పాల్గొన్నారు.

మంగళగిరిలో: తెలుగు జాతి వారికి ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే వీలు కల్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములును ఈ ప్రపంచం, తెలుగు జాతి మర్చిపోదని, మర్చిపోకూడదని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలోని మెయిన్ బజార్‌లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే ఆర్కే పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

చంద్రబాబు దోషి కాదని వాదనలు వినిపించలేదు

- ఎమ్మెల్యే ఆర్కే

విశాలాంధ్ర-మంగళగిరి : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దోషి కాదని, అసలు కుంభకోణమే జరగలేదని ఆయన తరపు న్యాయవాదులు ఎక్కడా వాదనలు వినిపించలేదని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) అన్నారు. స్థానిక మెయిన్ బజార్‌లో నిర్వహించిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరైన ఆయన చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ ఇస్తూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై స్పందించారు. న్యాయస్థానం తీర్పుకు అందరం కట్టుబడి ఉండాల్సిందేనని అన్నారు. రిమాండ్ సమయంలో బాబుకు ఆరోగ్యం బాగాలేదని న్యాయవాదులు అఫిడవిట్ సమర్పించగా న్యాయమూర్తి బాబుకు కంటి ఆపరేషన్ ఇతర అనారోగ్య కారణాల దృష్ట్యా ఇచ్చిన బెయిల్ మాత్రమేనని అన్నారు. షరతులకు కట్టుబడి ఉండకపోతే న్యాయస్థానం తీసుకునే చర్యలకు బాబు బద్దుడై ఉండాలని హితవుపలికారు.

జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయానికి కట్టుబడి ఉంటా:

రాజకీయాల్లో ఎప్పుడైనా ఎలాంటి నిర్ణయాలైనా ఉంటాయి.. పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా అందరం పనిచేయాలని ఎమ్మెల్యే ఆర్కే అన్నారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి 2024లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా బదులిచ్చారు. జగన్ మోహన్ రెడ్డి తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని చెప్పారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర, తెనాలి : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెనాలి మున్సిపల్ కమీషనర్ యం.జశ్వంతరావు అన్నారు. స్థానిక చెంచుపేట మున్సిపల్ కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణ యందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు.

8న విద్యా సంస్థల బంద్ - ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర, తెనాలి : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఈ నెల 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్‌ను జయప్రదం చేయాలని ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. తెనాలి సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, నాసర్‌జీలు మాట్లాడుతూ అనేక మంది ప్రాణత్యాగాలతో ఏర్పాటైన విశాఖఉక్కు పరిశ్రమను మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం దుర్మార్గపు చర్యలని అన్నారు. అందుకు నిరసనగా నవంబర్ 8వ తేదీ నాటికి 1000 రోజులు అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. లాభాల బాటలో నడుస్తున్న విశాఖఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వ ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నవంబర్ 8వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. విద్యాసంస్థల బంద్‌కు సంస్థల వారు ప్రతిఒక్కరూ మద్దతు ఇవ్వాలని మాజీ ఎఐఎస్ఎఫ్ నాయకులు మద్దినేని కిరణ్ కోరారు. కార్యక్రమంలో పాశం వెంకటేష్, చెన్నూరి సాయి, నీరజ్‌సాయి, రాజేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

స్వీడన్‌లో గుంటూరు నగర కమిషనర్

ఎన్విరాన్మెంట్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు : ది ఇంటర్నేషనల్ వియన్నాఎనర్జీ అండ్ క్లైమేట్ ఫోరం కాన్ఫరెన్స్‌లో భాగంగా స్వీడన్‌లోని స్వీడిష్ ఎన్విరాన్మెంట్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లను యునిడో ప్రతినిధులతో కలిసి గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరి పరిశీలించారు. వ్యర్ధాల నిర్వహణ, క్లీన్ సిటీల పరిశీలనలో భాగంగా అక్టోబర్ 29 నుంచి నవంబర్ 5 వరకు స్వీడన్, ఆస్ట్రియాల్లో పర్యటిస్తున్న కమిషనర్ స్వీడన్‌లోని స్టాక్ హోంలో స్వీడిష్ ఎన్విరాన్‌మెంట్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్, స్జోస్టాడ్స్వర్కెట్ వాటర్ ఇన్నోవేషన్ సెంటర్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లను యునిడో ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం నేరుగా ఇళ్ళ దగ్గర నుంచి వ్యర్ధాల సేకరణ చేసే విధానాన్ని పరిశీలించారు. లింకోపింగ్ యూనివర్సిటీ బృందంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కి సంబందించి వివిధ అంశాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు.

3న సీపీఐ జిల్లా కార్యవర్గ, సమితి సభ్యుల సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఈ నెల 3వ తేది ఉదయం 10 గంటలకు జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా జిల్లా సమితి సభ్యుల సమావేశం ఉదయం 11.30 గంటలకు జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశానికి కార్యవర్గ, సమితి సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తుళ్లూరు : రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలై మృతిచెందిన ఘటన తుళ్లూరు మండలం దొండపాడు సీడ్ యాక్సెస్ రహదారిలో చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి 9:30 గంటల సమయంలో వడ్డమాను గ్రామానికి చెందిన మేళం దేవరాజు రాయపూడి నుంచి వడ్డమాను గ్రామానికి వెళుతుండగా దొండపాడు సీడ్ యాక్సెస్ రహదారిపై ఉన్న డ్రైనేజీ తూములను ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో ఉన్నాడు. స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. హాస్పిటల్‌కి తీసుకువెళ్లేసరికి దేవరాజు మృతి చెందాడు.

గుంటూరు పట్టణంలో అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు

మంత్రి విడుదల రజని

విశాలాంధ్ర - గుంటూరు : గుంటూరు పట్టణంలో అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు అందించడానికి వికాస్ హాస్పిటల్ దోహదపడుతుందని వైద్య విద్య శాఖామాత్యులు విడదల రజిని పేర్కొన్నారు. బుధవారం విడదల రజిని చేతుల మీదుగా వికాస్ హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ శాఖామాత్యులు ఆదిమూలపు సురేష్, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు మేరుగ నాగార్జున, పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, గల్లా జయదేవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి మొదలగు వారితో పాటు రాజ్యసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, మేయర్, డిప్యూటీ మేయర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు రాజ్యసభ సభ్యులు అధికారులు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్య క్రమంలో పాల్గొన్న మంత్రులు, ఇతర ప్రముఖులు మాట్లాడుతూ "ప్రజలందరికీ అందుబాటులో అత్యుత్తమ వైద్యం అందించాలి" అనే ఆశాభావం వ్యక్తం చేస్తూ, వికాస్ హాస్పిటల్స్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని హాస్పిటల్ మేనేజ్మెంటుకు, డాక్టర్ల బృందానికి, వివిధ శాఖల్లో పని చేస్తున్న వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వికాస్ హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గళ్ళ రామచంద్ర రావు మాట్లాడుతూ "పెద్ద పెద్ద నగరాల్లో లభించినట్లే, మన గుంటూరులో సైతం అంతర్జాతీయ ప్రమాణాలతో, లేటెస్ట్ టెక్నాలజీతో, అడ్వాన్స్ సూపర్ స్పెషాలిటీ డిపార్ట్మెంట్‌తో వైద్య సేవలు అందించడానికి వికాస్ హాస్పిటల్స్ ప్రారంభించబడిందని నిర్వాహకులు తెలిపారు. 100 పడకల మా ఆసుపత్రిలో అపార నైపుణ్యం, అసమాన ప్రతిభతో పాటు అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం, సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందిస్తామని, హెల్త్ కేర్ రంగంలో కొత్త శకానికి శ్రీకారం చుట్టడానికి వికాస్ హాస్పిటల్స్ అంకితభావంతో పనిచేస్తుంది. మానవత్వంతో మహత్తర వైద్యం అందించడమే మా వికాస్ హాస్పిటల్స్ లక్ష్యం" అన్నారు. వికాస్ హాస్పిటల్స్ డైరెక్టర్లు డా. సుధాకర్ కనుమూరి, డా.సురేంద్ర నాగులపాటి, డా. నిహారిక, డా.కనక దుర్గ మాట్లాడుతూ "అపార నైపుణ్యం, అనుభవం కలిగిన మా డాక్టర్ల బృందం, కేవలం మందులతోనే కాకుండా మనసు పెట్టి వైద్యం అందిస్తామని అనారోగ్యం మనిషిని ఎంత కుంగదీస్తుందో తెలిసిన మా వికాస్ హాస్పిటల్స్ సిబ్బంది ఆత్మీయతతో రోగులకు సంరక్షణ అందిస్తారు. అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందించడం మా వికాస్ హాస్పిటల్ ప్రత్యేకత" అన్నారు.

'గడపగడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే బొల్లా

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని 29వ వార్డులో బుదవారం సాయంత్రం జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి వార్డులోని ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్న వాలంటీర్లను అభినందించారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి ఇప్పటికే రెండు లక్షల ముప్పది ఒక్క వేల కోట్ల రూపాయలు ప్రజలకు సంక్షేమం రూపంలో అందించారన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అంటూ వారిని పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నా రన్నారు. గతంలో పట్టణంలో కనీసం రోజుకు రెండు బిందెలు నీరు కావాలన్నా అర్ధరాత్రి వరకు వేచి ఉండే రోజులు పోయి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజూ మంచినీరు ఇస్తున్నామని తెలిపారు. పట్టణానికి సమీపంలో మార్కాపురం రోడ్డులో లారీ అసోసియేషన్ వారికి ఆరు ఎకరాలు, ఆపక్కనే ఆటోనగర్‌కు పది ఎకరాలు రిజిష్టరు చేసి ఇవ్వడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మధ్యంతర బెయిల్‌పై విడుదల చేస్తే స్వీట్లు పంచుకొని టపాకాయలు కాల్చుకునే వారికి ఈనెల 24వ తేదీన తిరిగి చంద్రబాబునాయుడు జైలుకు వెళ్లాలనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి సంపాదించిన డబ్బుతో ఆనం దంగా జీవితం కొనసాగిస్తున్నారన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుజిల్లా, పెదనందిపాడు(మం), గోగులమూడి గ్రామం కాపురస్తుడు అంగులూరి బీజాలు గారి కుమారుడు వెంకటేశ్వర్లు గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.08-11-2018న మంగినేని బాలాజి, తండ్రి. లేటు తాతయ్య, రావిపాడు గ్రామం వారి వద్ద నుండి విక్రయ దస్తావేజు నెం.5051/2018గా కొనుగోలుచేసి యస్.ఆర్.ఓ. ప్రత్తిపాడు ద్వారా రిజిష్టరు పొంది సర్వ హక్కులతో అనుభవించుచున్న ఆస్తిని ఋణం కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్(CIFCL) గుంటూరు వారిని సంప్రదించియున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు 5329/2009 యస్.ఆర్.ఓ. ప్రత్తిపాడు గల దస్తావేజు పోయినదని, దొరకలేదని, అట్టి ఆస్తిపై నాక్లయింటు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (CIFCL) గుంటూరు వారిని ఋణంకొరకు సంప్రదించియున్నారు. కావున సదరు దస్తావేజు ఎవరికైకనా దొరికినయెడల తెచ్చి ఇవ్వగలరని తెలిపి అట్టి ఆస్తికి నాక్లయింటు ఋణము పొందబోవుచున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపైగానీ, పోయిన దస్తావేజుపై గాని, పొందబోవు ఋణము పైగానీ ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా పరిగనించబడునని మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను & పొందబోవు ఋణమును బైండు చేయబడవు.

షెడ్యూలు:గుంటూరు డి., ప్రత్తిపాడు సబ్.డి., రావిపాడు శివారు, గోగులమూడి గ్రామ పంచాయితీ ఏరియా యిలాకా రావిపాడు గ్రామ డి.నెం.202/3 రులో చ.గ.145లు స్థలములో లోగడ ఇతరులకు విక్రయించిన వాయువ్యమూల చ.గ.25లు పోను మిగిలిన చ.గ.120లు స్థలమున్ను, యిందులోని డోర్.నెం 6-40రు గల ఆర్.సి.సి. డాబాకు హద్దులు. తూర్పు:పంచాయితీ బజారు హద్దు,దక్షిణం:పంచాయితీ బజారు హద్దు, పడమర: పంచాయితీ బజారు హద్దు, ఉత్తరం:చెన్నుపాటి సుకన్య దాబా హద్దు, తిరిగి పడమర:చెన్నుపాటి సుకన్య దాబా హద్దు,తిరిగి ఉత్తరం: మంగినేని శ్రీనివాసరావు స్థలము హద్దు.

కోటంరాజు హరిశంకర ప్రసాద్, అడ్వకేట్
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road, Chuttugunta, Guntur. Cell :9490343123
Guntur. Date: 01-11-2023

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ అయిన గుంటూరు సిటీ, పాత గుంటూరు, అంకమ్మతల్లి గుడి రోడ్డు, అలీనగర్ 2వ లైను డోర్.నెం. 61-11-793 కాపురస్తురాలు పఠాన్ షమీనవాజ్ బేగం, భర్త. పఠాన్ సుభానీ ఖాన్ గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా. నాక్లయింటు యొక్క ఇంటి నందు మల్లవల్లి నాగమోహన్ మరియు అతని భార్య అయిన మల్లవల్లి శశి, విజయవాడ వాస్తవ్యులు 6 నెలల క్రితం అద్దెకు తీసుకొని నాక్లయింటుకు చెప్పకుండా ఇంటికి తాళం వేసుకొని సుమారు 3 నెలల నుండి ఎటు వెళ్ళిపోయారో తెలియనందున సదరు విషయమును ది.12-10-2023న విశాలాంధ్ర దిన పత్రికలో బహిరంగ ప్రకటన ద్వారా సదరు నాగమోహన్ మరియు శశి గార్లకు తెలియచేస్తూ ప్రకటన తేది నుండి 15 రోజుల లోగా వారి సామానులు వగైరాలు తీసుకొని వెళ్ళవలసినదిగా తెలియజేసినను వారు రానందున గడువు మీరిన తరువాత సదరు ఇంటితాళమును నాక్లయింటు మరియు కొంత మంది పెద్ద మనుషుల సమక్షములో ప్రతి విషయమునూ వీడియో రికార్డింగ్ ద్వారా తాళము పగులగొట్టి ఇంటిలోని సామానులు అన్నింటినీ ఒక గదిలో వుంచి తాళం వేయటం జరిగినది. కావున సదరు మల్లవల్లి నాగమోహన్, శశి గార్లకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 2 నెలలు లోగా నాక్లయింటు యొక్క అద్దె బకాయిలు ఎంత అయితే అవి చెల్లించి, వారి సామానులను వారు తీసుకొని వెళ్ళ వలసినదిగాను, అటుల తీసుకొని వెళ్ళని యెడల సదరు సామానులకు మరియు నాక్లయింటుకు ఎటువంటి బాధ్యత వుండదని, తదుపరి జరుగు కష్ట నష్టములకు నాక్లయింటు ఎటువంటి బాధ్యత వహించరని ఈ ప్రకటన ద్వారా సదరు నాగమోహన్ మరియు శశి గార్లతోపాటు యావన్మందికీ తెలియజేయడమైనది.

నామాల శ్రీనివాసరావు, అడ్వకేట్
ఆఫీసు: కన్నావారితోట 3వ లైను, గుంటూరు, సెల్: 7032136147

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన షేక్ సందాని భాష, S/o. జాని భాష గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గుంటుపల్లి సూర్యకుమారి మరియు ఉన్నం పూజిత గార్లు సర్వ హక్కులతో అనుభవించుచున్నారు. సదరు ఆస్తి గుంటుపల్లి రామయ్యగారు ది.15-10-1939న విక్రయ దస్తావేజు నెం.1339/1939 యస్.ఆర్.ఓ ప్రత్తిపాడు ద్వారా ప్రత్తిపాటి లాలాను గారి వద్ద నుండి క్రయం పొంది సర్వ హక్కులతో అనుభవించుచూ మరణించిన దరిమిలా ఆయన వారసులైన గుంటుపల్లి సూర్యకుమారి మరియు ఉన్నం పూజిత గార్లకు సంక్రమించినదని, అట్టి ఆస్తిని నాక్లయింటు కొనుగోలుచేయుటకు సిద్ధపడి యున్నందున ఎవరికైనా షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, కోర్టు జప్తులు, ఇతర అగ్రిమెంట్లు వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి 15 రోజులలోగా నాకుగాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో లిఖితపూర్వకంగా తెలియజేయగలరు. గడువు లోగా ఎట్టి అభ్యంతరములు రానియెడల షెడ్యూలు ఆస్తిని నిష్పేచిత ఆస్తిగా భావించి నాక్లయింటు సదరు గుంటుపల్లి సూర్యకుమారి మరియు ఉన్నం పూజిత గార్ల వద్ద నుండి సక్రమమైన విక్రయ దస్తావేజు పొందగలరని, తదుపరి వచ్చు ఎట్టిక్లయిములు నాక్లయింటు హక్కులను గాని, షెడ్యూలు ఆస్తిని గాని బైండుచేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు డి., ప్రత్తిపాడు సబ్.డి. & (మం), గొట్టిపాడు గ్రామ డి.నెం.134/సి1 సబ్.డివిజన్ దాఖలా 134/సి1/ఎ లో య.1-06 సెంట్ల భూమికి హద్దులు. తూర్పు: సర్కారు డొంక, దక్షిణం: చెరువు వాగు, పడమర: చెరువు వాగు, ఉత్తరం: చెరువు వాగు.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

పీపుల్స్ మ్యూచ్యువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

డోర్ నెం.33-12-9, 1వ అంతస్థు, బోయపాటి వారివీధి, సీతారాంపురం, విజయవాడ-2. ఫోన్స్ : 0866-2436989 /2437989

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియచేయుట ఏమనగా మా సొసైటీ ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణములు తీసుకున్నవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. అందువలను ఇదే ఆఖరి నోటీసుగా భావించి తమ నగలు విడిపించుకొనవలెను. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారు నగలు ది. **28-11-2023** ,మంగళవారం మధ్యాహ్నం **2.00** గం.లకు మా కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.**28-11-2023**మధ్యాహ్నం **12.00** గం.ల లోపు రూ.**10,000/-** లు ధరావత్తుగా చెల్లించవలయును, ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ సొసైటీ వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసిన బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ నోటీసు వర్తిస్తుంది.

క్రమ సంఖ్య	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	తూకం మొత్తం గ్రాములలో
1	జిజి-1002-08	అంబటి వేరి విజయకుమారి, W/o.అంబటి సుబ్బారావు, డో.నెం. 5-150, నడింపల్లి, కనగాల, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522259	3.9 గ్రా
2	జిజి-1002-10	కరుమూరు సుధారాణి, W/o.కరుమూరు చంటి, డో.నెం.8-32-163, మీరా సొసైటీరోడ్, ఇసుకపల్లి (రూరల్), గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522265	27 గ్రా
3	జిజి-1003-03	అదిరాల ఎలీష, S/o.చైనా కోటయ్య, డో.నెం.6-49, సిరిగిరిపాడు, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522613	5.9 గ్రా
4	జిజి-1005-03	యలవర్తి సాయిబాబు, S/o.యలవర్తి జాన్, డో.నెం.14-25/f, గుంటూరు గూడెం, వెల్లటూరు, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522257	7.11 గ్రా
5	జిజి-1006-07	మట్టుపల్లి వీరాంజనేయులు, S/o.ఎమ్.నాగేశ్వరరావు, డో.నెం.2-10-2, ప్రధాన రహదారి, మేడికొండూరు, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522438	4.3 గ్రా
6	జిజి-1008-33	సయ్యద్ షహీనా, C/o.సయ్యద్ ఉస్మామా, డో.నెం.70-17-1607/35, 1వ లైన్, జన్ను పాటిద్ నగర్, ఆంధ్రముస్లిం కళాశాల ఎదురుగా, పొన్నూరు రోడ్డు, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522003	19.5 గ్రా
7	జిజి-1002-22	దేవరకొండ వెంకట నరసింహ, W/o.వెంకటేశ్వరరావు, డో.నెం. 12-2, 3వ వార్డు, రేపల్లె, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522265	8 గ్రా
8	జిజి-1002-31	కరుమూరి విజయకుమారి, W/o.కరుమూరి సుబ్బారావు, డో.నెం.18-32-155, మీరా సొసైటీ -18వ వార్డు, రేపల్లె, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522265	6.6 గ్రా
9	జిజి-1002-33	కరుమూరి విజయకుమారి, W/o.కరుమూరి సుబ్బారావు, డో.నెం.18-32-155, మీరా సొసైటీ -18వ వార్డు, రేపల్లె, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522265	6 గ్రా
10	జిజి-1002-36	అలూరి సునీత, W/o.అలూరి సురేష్, డో.నెం.10-26-65/1ఎ, అలూరి వారి వీధి, రేపల్లె, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522265	6.8 గ్రా
11	జిజి-1002-49	కొలుసు రామకృష్ణ, S/o.వెంకటేశ్వర్లు, డో.నెం.1-2-80, రామాలయం వీధి, 1వ వార్డు, రేపల్లె, ఆంధ్రప్రదేశ్-522265	4 గ్రా
12	జిఎస్-1002-07	కనుకుర్తి కల్పన, W/o.జానాపాల్, డో.నెం.11-14, మంత్రిపాలెం, నగరం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522269	11.6 గ్రా
13	జిహెచ్-1003-85	మాచర్ల సాగర్ మేరిమాత, W/o.మాచర్ల కోటేశ్వరరావు, డో.నెం.15-2-121, సుద్దగుంతల, మాచర్ల, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522426	2.1 గ్రా
14	జిహెచ్-1003-91	పరిమల మరియమ్మ, W/o.పరిమల యేసుదాసు, డో.నెం.3-428, అమని జమ్మల మడక, మాచర్ల, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522426	2.97 గ్రా
15	జిహెచ్-1003-100	మాచర్ల సాగర్ మేరిమాత, W/o.మాచర్ల కోటేశ్వరరావు, డో.నెం.15-2-121, సుద్దగుంతల, మాచర్ల, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522426	3.1 గ్రా
16	జిహెచ్-1003-107	మంజుల లక్ష్మీ, W/o.మంజుల దేవయ్య, డో.నెం.2-4101/2ఎ, మెయిన్ బజార్, ముటుకూరు దుర్గి, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522612	6.3 గ్రా
17	జిహెచ్-1003-108	పోలు రమణ, W/o.పోలు నరసింహారావు, డో.నెం.4-170, కొత్తపల్లి మాచర్ల, మాచర్ల, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522426	7.8 గ్రా
18	జిహెచ్-1003-113	కొమ్ము వీరబాబు, S/o.కొమ్ము మల్లయ్య, డో.నెం. 15-2-58, సుద్దగుంటల, మాచర్ల, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522426	7.8 గ్రా
19	జిఎల్-1003-38	భనవత్ దయాలిబాయి, W/o.కృష్ణ నాయక్, కొత్త పుల్లారెడ్డిపురం, వెల్దుర్తి, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ -522613	20.8 గ్రా
20	జిఎల్-1003-44	దాట్ల బాబు, S/o.అచ్చయ్య, జంగమహేశ్వరపాడు, దుర్గి, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522612	3.9 గ్రా
21	జిఎల్-1003-58	బనవత్ దయాలిబాయి, W/o.కృష్ణ నాయక్, కొత్త పుల్లారెడ్డిపురం, వెల్దుర్తి, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ -522613	23.9 గ్రా
22	జిఎల్-1007-25	బత్తుల అరుణ్ సాగర్, S/o.రాములు, డో.నెం. 4-129, గుండ్లపాలెం, మేడికొండూరు, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522438	3.56 గ్రా

తేది : 01-11-2023 ప్రదేశం : విజయవాడ సం/- ఏ.ఎల్లారావు, చైర్మన్, పీపుల్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, విజయవాడ.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఇంకుడుగుంతలు ఏర్పాటుకు స్థలాలు గుర్తించాలి

విశాలాంధ్ర-దుర్గి: గ్రామాల్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసేందుకు స్థలాలు గుర్తించాలని ఎంపీడీఓ కార్యాలయ పరిపాలనాధికారి పి.శివప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సోప్ ఫిట్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎపీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుర్తించిన స్థలాల వివరాలు అందిస్తే, ఆ వివరాలను గుగూల్ షీట్‌లో నమోదు చేస్తామని, త్వరగా ఈకార్యక్రమం పూర్తి చేయాలని, ఇంకుడుగుంతలు నిర్మాణాలకు నిధులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ.వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన కొలతలు ప్రకారం వీధుల్లో నీరు నిలుచుండే ప్రదేశంలో సోప్ ఫిట్స్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డి ఎల్ఎన్ గుప్తా, టిఏ.వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ని కలిసిన డా.శ్రీనివాస్

విశాలాంధ్ర-గురజాల: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు, ప్రముఖ వైద్యుడు డా.శ్రీనివాస్ గన్నవరం విమానాశ్రయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంభందించి పలు సమస్యలను లోకేష్‌కి వివరించినట్లు డా.శ్రీనివాస్ తెలిపారు.

చంద్రబాబు తప్పుచేయలేదనడానికి అపూర్వ స్వాగతాలే నిదర్శనం

– డాక్టర్ నిమ్మల శేషయ్య

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పు చేయరు, చేయ నివ్వరు అనడానికి జైలు నుంచి విడుదల సందర్భంగా లభించిన అపూర్వ జన స్వాగతాలే నిదర్శనమని టీడీపీ బీసీ సీనియర్ నాయకులు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజమహేంద్రవరం నుంచి ఉండవల్లి వరకు జేజేలు కొడుతూ స్వాగతం పలుకుతూ తరలివచ్చిన అభిమాన సందోహాన్ని చూసి ముఖ్యమంత్రి జగన్ గుండెల్లో వణుకు మొదలైందన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలుపుతీరాలకు చేర్చడమే టీడీపీ నాయకులు, కార్యకర్తల ముందున్న తక్షణ కర్తవ్యమని అన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 జిల్లా క్రీడా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో అండర్-19 జిల్లా టీమ్ క్రీడా జట్ల ఎంపికలు షెడ్యూల్ నందు జరుగుతాయని ఉమ్మడి గుంటూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.కోటేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 2వ తేదీ గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం నందు టేబుల్ టెన్నిస్ పోటీలు, కాజీపాలెం డాక్టర్ డి.ఎస్ రాజు జూనియర్ కాలేజీ నందు అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా నవంబర్ 6వ తేదీ స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియం నందు రబ్బీ పోటీలు జరుగుతాయని, నవంబర్ 7వ తేదీ అచ్చంపేట ఏపీ.ఎస్.డబ్ల్యూఆర్.ఎస్ జూనియర్ కాలేజీ నందు రెజ్లింగ్ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికలకు వచ్చే క్రీడాకారులు ఆధార్ కార్డు, పదవ తరగతి మార్క్స్ మెమో, వెనుకవైపు అడ్మిషన్ నంబర్ సంబంధించిన కళాశాల ప్రిన్సిపాల్ సంతకం, స్టాంప్‌తో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో పోటీలలో పాల్గొనాలని కోటేశ్వరి తెలిపారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు శివారులో నెలకొన్న కళ్ళం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నందు కళాశాల వ్యవస్థాపకులు కీ.శే.కళ్ళం హరనాధరెడ్డి 88వ జయంతి సందర్భంగా బుధవారం కళాశాల ఆవరణలో కళ్ళం హరనాథరెడ్డి స్మృతి వనంలో కళ్ళం గ్రూపు సంస్థల ఛైర్మన్ కళ్ళం మోహనరెడ్డి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 200 మందికి పైగా ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని కళ్ళం హరనాధరెడ్డిని స్మరిస్తూ సమాజంలో ఎంతోమంది తలసేమియా రోగ పీడితులకు అవసరమైన రక్తదానానికి సంబంధించి ఉపయోగపడే విధంగా నీడ్స్ తలసేమియా బ్లడ్ బ్యాంక్ వారికి, రెడ్ క్రాస్ సొసైటీ వారు సంయుక్తంగా శిబిరంలో పాల్గొని విద్యార్థులు రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమాలలో కళాశాల డైరెక్టర్ డా.యం.ఉమాశంకరరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా.బి.యస్.బి. రెడ్డి, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ డి.శ్రీనివాసులు, ఉపాధికల్పనాధికారి డా.పి.యల్.మాధవరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని హరనాధ రెడ్డి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు.

వీవీఐటీ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-గుంటూరు : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నాగాయలంక దుర్గారావు డిజిటల్ ఇమేజ్ ప్రోసెసింగ్‌పై చేసిన పరిశోధనలకు గాను ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. వీవీఐటీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగాయలంక దుర్గారావు 'స్కిన్ క్యాన్సర్ డయాగ్నసిస్ విత్ ఎన్‌హ్యాన్స్‌డ్ ఫజీ అప్టిమైజేషన్'పై చేసిన పరిశోధనా పత్రాలను ప్రొఫెసర్ డాక్టర్ జి.సుధావాణీ పర్యవేక్షణలో అందించడం ద్వారా ఈ డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. అనంతరం నాగాయలంక దుర్గారావును ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లిఖార్జున రెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్.కుమారస్వామి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం.వై.భానుమూర్తి అభినందించారు.

ఫొటోలకు ఫోజులు ఇవ్వడం కాదు...

విశాలాంధ్ర-పొన్నూరు : పంటలకు సాగునీరు విడుదల చేశామని ఇరిగేషన్ అధికారులతో పొలాల్లోకి వెళ్లి ఫోటోలకు ఫోజులు ఇచ్చిన వైసీపీ నాయకులు నిజం మాట్లాడాలని టీడీపీ సీనియర్ నేత మాదాల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పొన్నూరు కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సాగునీరు లేక పొట్టదశలో ఉన్న వరిపైర్లు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆందోళన చేస్తుంటే అబద్ధాలతో రైతులను మోసగిస్తున్న వైసీపీ నాయకులకు బుద్ధి చెప్పాలని అన్నారు.

చేనేత రంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో చేనేత పరిశ్రమ సంక్షోభానికి... కార్మికుల దయనీయ స్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. బుధవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ, కార్యక్రమంలో భాగంగా ఇంటికి తిరుగుతూ ప్రజలను కలిసే కార్యక్రమం మంగళగిరి 24వ వార్డు ఎన్నీపీ రోడ్డులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలి

కేవీవీ ప్రసాద్, కేశవరావు పిలుపు

విశాలాంధ్ర-నరసరావుపేట : కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 27, 28వ తేదీన రాజ్‌భవన్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పల్నాడు జిల్లాలో రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.కేశవరావులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలపైన పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రూ.14 లక్షల కోట్లు రుణమాఫీ చేసిందని, రైతులకు రుణమాఫీ చేయమంటే కుంటిసాగులు చెబుతుందని వారన్నారు. అంతేకాకుండా 44 కార్మిక చట్టాలను గాను 29 కార్మిక చట్టాలు రద్దు చేసి మిగిలిన వాటిని నాలుగు లేబర్ కోడ్‌లు చేసిందన్నారు. వాటి వల్ల కార్మిక వర్గం యాజమాన్యాలకు బానిసలు అయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో విద్యుత్ చట్టాలు, రైతు నల్లచట్టాలను తీసుకొచ్చి ఢిల్లీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న రైతులపైన మంత్రి కుమారుడు కాల్పులు జరపటం హేయమైన చర్య అని అన్నారు. వై.రాధాకృష్ణ, కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు, అఖిల భారత రైతు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గొట్టిపాటి జనార్దన్ బాబు, తెలుగు రైతు విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటరత్నం, సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు ఏ.మారుతి వరప్రసాద్, గుంటూరు విజయకుమార్‌లు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు చేసే పోరాటాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఏఐటీయూసీ పల్నాడు జిల్లా కన్వీనర్ కాసా రాంబాబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉలవల పూడి రాము, ఏ.గోపాల్‌రావు అధ్యక్షత వహించగా ఈ సదస్సులో ఏఐటీయూసీ జిల్లా నాయకులు బూదాల శ్రీనివాసరావు, ఉప్పలపాటి రంగయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖైరాపట్నం రామకృష్ణ, ఎస్కే సైదా, పల్నాడు జిల్లా ఏఐవైఎఫ్ కన్వీనర్ ఎస్కే సుభాని, ఏఐటీయూసీ నాయకులు జక్రం డేవిడ్, ఖాదర్, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలాద్రి రాంబాబు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, బాలకృష్ణ, రైతు సంఘం నాయకులు సత్యనారాయణ రాజు, రొడ్డ అంజిరెడ్డి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు డి.శివకుమారి, ఎస్కే శిలార్, నాయకులు నాగేశ్వరరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

8న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు : విశాఖ ఉక్కు ప్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని, కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ ఈ నెల 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక బ్రాడీపేటలోని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ అధ్యక్షతన విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని ఉద్యమించి ఈ నెల 8కి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థి, యువజన సంఘాలు ఇచ్చిన విద్యాసంస్థల బంద్‌కు పీడీఎఫ్ ఎమ్మెల్సీలులుగా తాము పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు నాడు వామపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు 67 మంది రాజీనామ చేశారని, ఎంతో మంది విద్యార్థులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా అదే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్ర విభజన సందర్భంగా రాయలసీమలోని కడపలో ఉక్కు ప్యాక్టరీని ఏర్పాటు చేస్తామని చెప్పారని, కానీ 9 సంవత్సరాల నుంచి శంఖుస్థాపనలకే పరిమితమవుతున్నారన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అన్ని రకాలుగా వసతులు ఉన్నాయని, ముఖ్యంగా పరిశ్రమకు అవసరమైన ఇనుప గనులు దగ్గరలోని ఓబులాపురంలో ఉన్నాయన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు గనిరాజు మాట్లాడుతూ సుమారు రూ.2.5 లక్షల కోట్లు విలువ చేసే విశాఖ ఉక్కు పరిశ్రమను కారుచౌకగా అదానీ, అంబానీలకు అంబానిలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కట్టా జవహర్‌బాబు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వలి, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శశి, ఎన్ఎస్‌యూఐ నగర అధ్యక్షులు షేక్ కరీంలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమకు లాభాలు రాకుండా ప్రభుత్వాలే చూస్తున్నాయన్నారు. విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం విద్యార్థి, యువజన సంఘాలు చేసే పోరాటానికి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు టి.నరసింహ, ఎస్కే సమీర్, నాయకులు భగత్ సింగ్, యస్వంత్, సుచరిత, మౌనిక, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, నర్సింగ్ విద్యార్థి సంఘం నాయకులు స్వచ్ఛంధ ప్రసాద్, ఎన్ఎస్‌యూఐ నాయకులు తిరుమలరావు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి స్వప్నాల పునర్నిర్మాణం చంద్రబాబుకే సాధ్యం

ప్రత్తిపాటి పుల్లారావు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన వైసీపీ విధ్వంస పాలనలో శిధిలమైన రాష్ట్ర అభివృద్ధి స్వప్నాల్ని పునర్నిర్మించడం టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబుకే మళ్లీ సాధ్యమని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. రాష్ట్రానికి రాజధాని ఏదంటే సమాధానం చెప్పలేని దుస్థితి తెచ్చిన ముఖ్యమంత్రి జగన్ పాలన రాష్ట్ర చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని విచారం వ్యక్తం చేశారు. నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా చిలకలూరిపేటలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్తిపాటి నివాళులర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు, సేవలు మరువలేనివని ప్రత్తిపాటి కొనియాడారు.

కారుమంచి జడ్పీ పాఠశాలల ఉపాధ్యాయుల కొరత

విశాలాంధ్ర-శావల్యాపురం: రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు పథకం ద్వారా పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పడమే గాని 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్న చందాన ఉంది రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పరిసితి. ఒకవైపు అంతర్జాతీయ స్థాయి సిబిఐటి సిలబస్‌ను ప్రాథమిక పాఠశాల నుండి అందుబాటులోకి వస్తున్నామని సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఈవిదానం పూర్తిగా అమలు కావట్లేదు. మండలంలోని కారుమంచి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 240 మంది విద్యార్థులు ఉండగా అందులో 10వ తరగతి విద్యార్థులు 40మంది ఉన్నారు. సిబ్బంది కొరతతో సిలబస్ పూర్తికాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 10వ తరగతి కామన్ పరీక్షలు ముంచుకొస్తున్నాయి, ఇదిలా ఉంటే సబ్జెక్టులలో కీలకమైన సైన్సును బోధించె ఉపాధ్యాయులు లేకపోవడంతో సబ్జెక్టు నందు ఒక పాఠం కూడా విద్యార్థులకు బోధించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయులను తక్షణమే పాఠశాలలో నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అంగన్‌వాడి కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-కారంపూడి: పట్టణంలోని వినుకొండరోడ్డులో ఉన్న అంగన్‌వాడి కేంద్రాన్ని మాచర్ల సిడిపిఓ గౌరు లీలావతి బుధవారం తనిఖీ చేశారు. అంగన్‌వాడి కేంద్రం (95) రికార్డులను, స్టాకును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గురజాల ప్రాజెక్టు నుండి మాచర్ల ప్రాజెక్టుకు కారంపూడి, దుర్గి మండలాలను మార్చారన్నారు. ఆ మేరకు కారంపూడి, దుర్గి మండలాలలోని అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేశామన్నారు. అంగన్‌వాడి కేంద్రాలలో గర్భవతులకు, బాలింతలకు 500 మి.లీ పామాయిల్, 3కెజిల బియ్యం, 1కెజి కందిపప్పు, పాలు, గ్రుడ్లు, వైయస్సార్ పోషణ కిట్టును అందిస్తున్నామన్నారు. ఈ తనిఖీలలో సూపర్‌వైజర్‌లు అనంతలక్ష్మీ, ఉమాదేవి, అంగన్‌వాడి టీచర్లు సైదమ్మ, అచ్చమ్మ, సుహాసిని పాల్గొన్నారు.

గడప-గడపలో నిజం చెబుదాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తాను ప్రవేశపెట్టే ప్రతి పథకం పేదల జీవితాల్లో సమూలమైన మార్పులు తేవాలన్న ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముందుకు సాగుతున్నట్లు గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, గుంటూరు క్లస్టర్-4 వైసీపీ అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 37వ డివిజన్ ముఖ్య నేతల సమావేశం బుధవారం రామన్నపేటలో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు అగ్ర వర్ణాలలోని నిరుపేదలను సైతం కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా సీఎం అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. ఈ నెల 9వ తేదీ నుంచి జరుగనున్న గడపగడపకు కార్యక్రమంలో నిజాలు చెప్పుకుంటూ తిరగడం ద్వారా ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బందా రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉడతా కృష్ణ, గంగాధరరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సంజీవరెడ్డి, రోజా, సంతోష్, కౌండిన్య, ప్రవీణ్ కుమార్, వెంకాయమ్మ, శివపార్వతి, మృత్యుంజయరెడ్డి పాల్గొన్నారు.

కళ్ళం హరనాధరెడ్డి జీవితమే ఒక సందేశం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రముఖ పారిశ్రామికవేత్త, విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు కళ్ళం హరనాధరెడ్డి జీవితమే ఒక సందేశం అనటంలో అతిశయోక్తి లేదని, రేపటి తరానికి స్ఫూర్తి ప్రధాతగా హరనాధరెడ్డి నిలిచారని నాటక రచయిత, దర్శకులు కాపూరి సత్యన్నారాయణ అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో కళ్ళం హరనాధరెడ్డి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కళ్ళం హరనాధరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాపూరి సత్యన్నారాయణ మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో, అవిశ్రాంత కృషితో అనుకున్న లక్ష్యాన్ని సాధించిన హరనాధరెడ్డి మహా మనిషి అని కొనియాడారు. సంస్కృతి, సాంప్రదాయాలు, ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాసలు కాగా మానవత్వం వారికి వన్నె తెచ్చిన గొప్పగుణమన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో కష్టాలను అనుభవించి, కన్నీళ్ళను దిగమింగి అవమానాలను భరించి పట్టుదలతో ఆత్మవిశ్వాసంతో అడుగులు వేసి అనుకున్నది సాధించిన గొప్ప మనిషి కళ్ళం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సదాశివం, వెంకటరత్నం, ప్రసాద్, కోటేశ్వరరావు ఉన్నారు.

తెనాలిలో ఆంధ్రరాష్ట్ర అవతరణ ఉత్సవాలు

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పట్టణంలో విస్తృతంగా ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ఆంధ్రరాష్ట్ర అవతరణ ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం, తాహశీల్దార్ కార్యాలయం, మండల కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల ప్రాంగణంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి రాష్ట్రం కోసం ఆయన చేసిన సేవలను వివరించారు. తెనాలి పట్టణ ఆర్యవైశ్యసంఘం, అనుబంధ సంఘాలు ర్యాలీగా బోస్‌రోడ్డులోని అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహం వద్దకు వెళ్ళి పూలదండలతో నివాళులర్పించారు. తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ సభా స్థలికి చేరుకొని శ్రీరాములు విగ్రహానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. మొట్టమొదటి భాషా ప్రయుక్త, రాష్ట్రం ఏర్పాటుకు కారణభూతుడైన అమరజీవి పొట్టిశ్రీరాములు. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన వ్యక్తి, ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యం, మన అదృష్టంగా భావించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, సాదు ప్రతాప్ కుమార్, మద్దాలి శేషాచలం, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగానికి సార్థకత చేకూర్చాలి : నాదెండ్ల మనోహర్

బోసురోడ్డులోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన జనసేన పార్టీ వ్యవహారాల కమిటి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రత్యేకాంధ్రా కోసం 58 రోజులు కఠోర నిరాహారదీక్షతో తన ప్రాణం త్యాగం చేశాడని అట్టి త్యాగమూర్తి త్యాగఫలితంగా ఏర్పడిన ఆంధ్రరాష్ట్రం సక్రమ పాలన లేకుండా రాష్ట్ర ప్రజలను సంక్లిష్టం చేసిందని అన్నారు. కార్యక్రమంలో ఇస్మాయిల్ బేగ్, జనసేన నాయకులు, కార్యకర్తలు వెంకటరమణారావు, జాకీర్‌హుస్సేన్, గౌరీశంకర్, సీతారామరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ ఉద్యోగుల సేవాభావం అభినందనీయం

కస్టమ్స్, జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విధి నిర్వహణతో పాటు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలనే జీఎస్టీ ఉద్యోగుల సేవాభావం అభినందనీయమని జీఎస్టీ కస్టమ్స్ శాఖ కమిషనర్ సాధు నరసింహారెడ్డి కొనియాడారు. తలసీమియా రోగులను ఆదుకునే నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 18 చోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించి విజయవంతం చేసిన నేపధ్యంలో బుధవారం స్థానిక కన్నవారితోటలోని జీఎస్టీ హెడ్ క్వార్టర్స్‌లో జీఎస్టీ మినిస్టీరియల్ అసోసియేషన్ సభ్యులు సాధు నరసింహారెడ్డిని ఘనంగా సత్కరించారు. సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం. చిత్తశుద్ధితో విధులు నిర్వహించడం రెండూ ప్రజాసేవయే అని అన్నారు. జీఎస్టీ మినిస్టీరియల్ సంఘం అధ్యక్షులు శాఖమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ శాఖను అభివృద్ధి పధంలో నడింపించటమే కాకుండా ఉద్యోగులను సేవా కార్యక్రమాల వైపు నడిపించిన ఘనత సాధు నరసింహారెడ్డికే దక్కుతుందని ప్రశంసించారు. నరసింహారెడ్డిని సత్కరించిన వారిలో చిల్లా ప్రశాంత్ కుమార్, రవికుమార్, శరత్‌బాబు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వ ప్రాధాన్యత

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రాష్ట్రంలో ప్రజారోగ్యానికి వైకాపా ప్రభుత్వం ద్వారా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రాధాన్యతను కల్పించారని మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు షేక్.షహెలానర్గీస్ అన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఎంపిపి పూల మాలలు వేసి ఘన నివాళలర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం కోసం సీఎం జగనన్న సువర్ణ పాలన సాగిస్తున్నారన్నారు. అమ్మఒడి, జగనన్న గోరు ముద్ద, మనబడి, నాడు-నేడు, విద్యాకానుక తదితర పథకాలతో పేద విద్యార్థుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రజా రోగ్య పరిరక్షణకు వైఎస్సార్& ఆరోగ్యశ్రీ, 108,104 అంబులెన్స్, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి గొప్ప కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ఘనత జగనన్నదేనని కొనియాడారు. నిత్యం ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో జగనన్న సుపరిపాలన సాగిస్తుంటే ప్రజా ధనాన్ని దోచుకొని అవినీతి ఆరోపణలతో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు నేడు జైలు పాలయ్యారని చెప్పారు. కార్యక్రమంలో షేక్.సలీమ్, బేతపూడి ఎంపిటిసి షేక్.ఖాసీం పాల్గొన్నారు.

ఆలిండియా త్రోబాల్ జట్టుకు విజ్ఞాన్స్ విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన రెండో సంవత్సరం సీఎస్ఈ (ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) డిపార్ట్‌మెంట్‌కు చెందిన కిలారు భార్గవి అనే విద్యార్థిని ఆలిండియా త్రోబాల్ జట్టుకు ఎంపికైందని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణం మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని బిజునూర్‌లో జరిగిన 43వ సీనియర్ నేషనల్ త్రోబాల్ చాంపియన్‌షిప్-2023 టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రదర్శనకు గాను తమ విద్యార్థి ఆలిండియా జట్టుకు ఎంపికైందని వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన టోర్నమెంట్‌లో పది రాష్ట్రాలకు చెందిన జట్లు నాలుగు రోజుల పాటు జరిగిన లీగ్ కమ్ నాకౌట్ మ్యాచ్‌లలో తమ యూనివర్సిటీకు చెందిన మొత్తం ఐదుగురు విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీమ్ తరుపున పాల్గొని రెండో స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ టీమ్ తరుపున తమ యూని వర్సిటీకు చెందిన రెండో సంవత్సరం విద్యార్థులు కిలారు భార్గవి(సీఎస్ఈ), కేతినేని గాయత్రి(సీఎస్ఈ), మామిళ్లపల్లి తేజస్వి (బయోటెక్), కట్టా వైష్ణవి(ఐటీ), మొదటి సంవత్సరంకు చెందిన శ్రీవర్షిత ఇంకుర్తి(డీసీఎస్ఈ)లు ఉన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్ళను శావల్యాపురం స్టేషన్లో నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: బెంగళూరు, తిరుపతి ఎక్స్ ప్రెస్ రైళ్ళను శావల్యాపురం రైల్వే స్టేషన్లో నిలుపుదల చేయాలని కోరుతూ ఈపూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, వైయస్సార్ సిపి నాయకులు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు బుధవారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని కొత్తలూరు గ్రామంలో వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన కృష్ణదేవరాయలకు శావల్యాపురంలో వినతి పత్రం అందజేశారు. విజయవాడ, గుంటూరు నుండి బెంగళూరు, తిరుపతి ఇతర ప్రాంతాలకు శావల్యాపురం రైల్వేస్టేషన్ మీదగా నిత్యం అనేక రైళ్లు నడుస్తున్నాయని, విజయవాడ నుండి హుబ్లీ వెళ్ళు రైలు మాత్రమే శావల్యాపురం స్టేషన్లో ఆగుతుందని, జాతీయ రహదారికి ఇరువైపులా రెండు మూడు మండలాల ప్రజలు ఈ స్టేషన్ నుండి ప్రయాణిస్తుంటారు, కావున బెంగళూరు, తిరుపతి రైలును శావల్యాపురం స్టేషన్లో నిలుపుదల చేస్తే ఈ గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలియజేశారు. కావున ఈ విషయంపై సంబంధిత మంత్రి, అధికారులతో మాట్లాడి తిరుపతి రైలు ఆగేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు. ఎంపీటీసీ దేవనబోయిన పోతురాజు, బొందిలిపాలెం ఇన్చార్జ్ సర్పంచ్ చింతా విజయ్ కుమార్, వైసీపీ నాయకులు చిట్టేటి రవి, కొణతం ఎరుకల రెడ్డి, ఇడపలపాటి హనుమంతరావు, అల్లూరి వెంకయ్య, అల్లూరి వెంకట్రావు ఉన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : అనిల్ రావిపూడి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సినీ దర్శకుడు అనిల్ రావిపూడి తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో లింగినేని ఉమామహేశ్వరరావు, స్మారక హైస్కూల్ స్థాయి విద్యార్థుల ఆటల పోటీలను పట్టణంలోని సాదినేని చౌదరయ్య స్కూల్ ప్రాంగణంలో క్రీడా జ్యోతి వెలిగించి అనిలావిపూడి బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడాకారుడిగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు.' క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ఆసక్తి కలిగి ఉండాలని వెల్లడించారు. ఆడపిల్లలు కూడా ఆత్మస్థైర్యంతో ఎదిగినప్పుడే దేశప్రగతి సాధ్యమని చెప్పారు. తొలి రోజు త్రోబాల్, ఖోఖో విభాగాల్లో పోటీలు కొనసాగాయి. క్లబ్ అధ్యక్షుడు కాపు వెంకటరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ గవర్నర్లు డాక్టర్ చిలుకూరి శ్రీరామూర్తి. జాష్టి రంగారావు, కార్యదర్శి ఆలా వేమనరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో రొంపిచర్ల, గోగులపాడు గ్రామాలలో బుధవారం నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. తొలుత వారు రొంపిచర్లలో పర్యటించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న ఆర్యవైశ్య కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆలయం బయట ఉన్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఆలయ ఆవరణలో ఆర్యవైశ్య కమ్యూనిటీ హాలు నిర్మించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి గ్రామస్థులకు అందుబాటులోకి తీసుకొనిరావాలని అన్నారు. అనంతరం గోగులపాడు గ్రామంలో పర్యటించి గ్రామంలో మసీదు ప్రహరీగోడ నిర్మాణానికి, చర్చి నిర్మాణానికి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పడాల శివారెడ్డి, పడాల చక్రారెడ్డి, కపిలవాయి విజయ్ కుమార్, మద్ది రామచంద్రరావు, పచ్చవ రవీంద్రబాబు, చపారపు సంజీవరెడ్డి, పడాల హనిమిరెడ్డి, కళ్ళం శివారెడ్డి, కాటం శ్రీనివాసరావు, పొనుగోటి నాసరరావు పాల్గొన్నారు.

తాడికొండలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-తాడికొండ : నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పొట్టిశ్రీరాములు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వనమా వేణుగోపాలరావు, బూసెట్టి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి మల్లేశ్వరరావు, కాకుమాను రామారావు, కొత్తమాసు మహేష్ కుమార్ పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో టీఎన్‌టీయూసీ ఆటో స్టాండ్ ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరంలో నారా లోకేష్ స్ఫూర్తితో కాట్రగడ్డ మధుసూదన్ రావు సహకారంతో టీఎన్‌టీయూసీ ఆటో స్టాండ్‌ను బుధవారం టీడీపీ, టీఎన్‌టీయూసీ నాయకులు ప్రారంభించారు. ముందుగా వడ్డేశ్వరం గ్రామ టీడీపీ అధ్యక్షులు ఈపూరి బాబు సభకు అధ్యక్షత వహించారు. ఆటో కార్మికులపై వేధింపులు మానుకోవాలని నేతలు అన్నారు. పోతినేని శ్రీనివాస్‌రావు, కేటీవీ ప్రసాద్, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, అమరా సుబ్బారావు, బొర్రా కృష్ణవేదన, గోసాల రాఘవ కిరణ్, గుంపెన నాగేశ్వరరావు, కాట్రగడ్డ మధుసూదనరావు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

పల్నాడు జిల్లా, వినుకొండ మున్సిపాలిటీ, వినుకొండ టౌన్, రాజా హుస్సేన్ పంజా బజారు, డోర్ నెం. 5-181రు కాపురస్థులైన **ఈపూరి నాసరయ్య గారి కుమార్తె వర్షిణి** అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

నేను **ది. 30-9-2023వ తేదీన సాయంత్రం సుమారుగా 6గం॥ల** సమయంలో జిరాక్స్ తీయించు నిమిత్తము నేను **ది. 23-7-2020న** దూదేకుల అల్లి సాహెబ్ గారి కుమారుడు చిన్న నాసర్‌వలి వారివద్ద నుండి పొందిన యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసునందలి ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం. **3461/2020రు, తేది : 23-7-2020ను,** స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎడిబి బ్యాంకు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, మరియు పాన్‌కార్డులను కవరునందు పెట్టుకొని నాయొక్క స్కూటీపై వెళుచుండగా సదరు కవరు ఎక్కడో పడిపోయినది. దాని కొరకు ఎంత వెదికినసూ ప్రయోజనం లేదు. సదరు కవరు ఎవరికైనా దొరికినయెడల నాకు అందజేయుగలరు. వారికి తగు పారితోషికం ఇవ్వగలదానను.

ఈపూరి వర్షిణీ, తండ్రి నాసరయ్య, డోర్ నెం. 5-181, రాజా హుస్సేన్ పంజా బజారు, వినుకొండ పట్టణం, పల్నాడుజిల్లా.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

ఉత్సాహంతో జనంలోకి టీడీపీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బెయిల్‌పై జైలు నుండి విడుదల కావడంతో ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో జనంలోకి విస్తృతంగా వెళ్ళే విధంగా కార్యక్రమాలు రూపొందించుకుని అమలు చేస్తున్నారు. బాబు అక్రమ అరెస్టుపై ప్రచారం నిర్వహించిన తెదేపా శ్రేణులు విడుదల కావడంతో స్థానిక గడియార స్తంభం కూడలిలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలో, మండలంలోని వివిధ గ్రామాల్లో భవిష్యత్తు గ్యారంటీ, మ్యాని ఫెస్టో తదితర అంశాలపై కరపత్రాలు పంపిణీ చేస్తూ, ఇంటింటికి తిరిగి ప్రజలను కలుస్తున్నారు.పట్టణంలోని 6,17,21 వార్డులలో పర్యటించారు.తెదేపా బాపట్ల పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ప్రవీణ్ జంగం, కమిటీ సభ్యులు కొండయ్యను తెదేపా కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, కౌతరపు జనార్ధన్‌రావు, నరాల తిరుపతి నాయుడు, శ్రీనివాస తేజ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెళ్లి వేడుకలో సినీ దర్శకుడు అనిల్ రావిపూడి సందడి

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రముఖ సినీ దర్శకులు అనిల్ రావిపూడి తన స్వగ్రామానికి చెందిన యద్దనపూడి చిలుకూరివారి పాలెంకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కీ.శే కరణం హనుమంతు రావు మనవడు కరణం పట్టాభి సీతారామారావు కుమారుని పెళ్లి రిసెప్షన్‌కు తల్లిదండ్రులతో కలసి హాజరై సందడి చేశారు.ఇటీవల అనిల్ రావిపూడి నందమూరి బాలకృష్ణ హీరోగా నిర్మించిన భగవంత్ కేసరి మూవీ సూపర్ డూపర్ హిట్ కావడంతో అనిల్ రావిపూడితో అభిమానులు సెల్ఫీలు దిగారు. ప్రముఖ రాజకీయ నాయకులు చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు,ఎమ్మెల్సీ మర్రా రాజశేఖర్,అద్దంకి వైసిపి ఇన్చార్జ్ బాచిన కృష్ణ చైతన్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు.హాజరైన ప్రముఖులను ప్రముఖ పారిశ్రామికవేత్త పెరవల్లి రాఘవరావు,పెరవల్లి కోటీ రావు కరణం వెంకట కోటేశ్వరరావు, చందు,రంజిత్, బాబీలు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర - రేపల్లె : విద్యార్థులు క్రీడల పట్ల ఆశక్తికలిగి ఉండాలని పేటేరు వైసీపీ ఇంచార్జీ కనపర్తి రవి కిరణ్ అన్నారు. పట్టణంలోని భాష్యం స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు.క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహద పడతాయన్నారు.క్రీడాకారులు ఎల్లప్పుడూ ఉల్లాసంగా,ఉత్సాహంగా ఉంటారని చెప్పారు. ప్రతి ఒక్కరు తమకు ఇష్టమైన క్రీడల్లో పాల్గొని, విజయం పొంది మంచి పేరు, ప్రతిష్టలు సాధించాలని కోరారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ భాష్యం విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చక్కని ప్రతిభ కనపరుస్తారని చెప్పారు. ఆసక్తి ఉన్న విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చి దిద్దుతా మన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 1 నుండి నవంబర్ 13 వరకు జరిగే ఆటల పోటీల యొక్క వివరాలు తెలియ జేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్, భార్గవి పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలు ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - చీరాల : మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు పోతుల సురేష్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అంబెద్కర్ సర్కిల్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెల బుల్లిబాబు, గుమ్మడి రత్న ప్రకాష్,అవ్వారు మోహన్ రావు పాల్గొన్నారు.

ఫోన్ చేసిన స్పందించని 108

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన చెరుకూరు రాజగోపాల్ రావు అనే వ్యక్తికి ఆరోగ్యం బాగా లేకపోయే సరికి వారి కుటుంబ సభ్యులు 108కి ఉదయం 9 గంటల 45కి ఫోన్ చేస్తే ఒక 15 నిమిషాలు ఆగి చేయండి చెబుతా మన సిబ్బంది,మరలా 20 నిమిషాల తర్వాత చేసినా కూడా సమాధానం లేదని కుటుంబ సభ్యులు వాపోయారు.కుటుంబ సభ్యులు అతనన్ను ప్రైవేట్ వాహనంలో హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళినారు. మధ్యాహ్నం వరకు కూడా 108 వాహనం అనేది రాలేదన్నారు. ప్రభుత్వం ప్రజల ముంగిటకి ఆరోగ్య సేవలు అని ఆర్భాటలు, ప్రచారాలు తప్ప ఆచరణ సాధ్యం కావడం లేదని గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు.

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర - మార్టూరు : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రక్కన వాసవి నిలయం వద్దనున్న అకుంఠిత దీక్షాపరుడు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడారు.

బ్యాంకుల్లో రుణాలు పొందటం ప్రజల హక్కు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : చెరుకుపల్లి బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ 2023 కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొన్నపల్లి గ్రామంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఖాతాదారులు తమ అవసరాలు నిమిత్తం బ్యాంక్ అధికారులను నేరుగా సంప్రదించవచ్చున్నారు.బ్యాంకు నుండి తీసుకున్న లోన్లను సకాలంలో చెల్లించాలని సూచించారు.

పొట్టి శ్రీరాములు త్యాగనిరతి అజరామరం

- మంత్రి మేరుగ నాగార్జున

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్రరాష్ట్రం అవతరణ సాధనకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగనిరతి అజరామరంగా తెలుగు వారి గుండెల్లో నిలిచిపోతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో బుధవారం కనులపండుగగా జరిగింది. మంత్రి నాగార్జున జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల ప్రారంభ సూచికగా మంత్రి నాగార్జున జ్యోతిని వెలిగించారు. వేదికపై ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి మంత్రి నాగార్జున, ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్ప మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. వాయిద్యాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. మంత్రి మేరుగ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగఫలితమే భాష ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని, అట్టివారిని ఘనంగా స్మరించుకోవడానికి సీఎం చర్యలు తీసుకోవడం ద్వారా ప్రతి తెలుగు వాడి గుండెల్లో నెలకున్న కృతజ్ఞతాభిలాషను నెరవేర్చిందని చెప్పారు. జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి దిశా నిర్దేశంతో కలెక్టర్ రంజిత్ బాషా అనేక చర్యలు తీసుకుంటున్నారని, మంచి పరిపాలన అందిస్తున్నారని కితాబిచ్చారు. చిన్నారన్నార. వేడుకలు ఎంతో అబ్బుర పరిచాయి. నరసాయపాలెం డాక్టర్. బి.ఆర్. అంబే ద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినిలు, చీరాల కె.జి.బి.వి విద్యార్థినిలు, చీరాల విద్యార్థిని జి.తన్మయి సంప్రదాయ, జానపద నృత్యప్రదర్శనలు సభికులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఏ.పి లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి,జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్.శ్రీధర్, అదనపు ఎస్పి పి.మహేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే జగనన్నకి చెబుదాం

జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

విశాలాంధ్ర- వేటపాలెం : వేటపాలెం తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రధానంగా సాగునీటి కోసం రైతులు వచ్చారన్నారు. గుంటూరు జిల్లా కలెక్టర్‌తో బాపట్ల జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన మేర దిగువకు సాగునీటిని విడుదల చేయాలని కోరామన్నారు. మండలంలో నివేశ స్థలాల కోసం జగనన్నకు చేబుదాం కార్యక్రమంలో అర్జీలు ఎక్కువగా వచ్చాయన్నారు.చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్దార్‌ను ఇంటి నివేశ స్థలాల కోసం అవసరమైన భూములు చూడాలని ఆదేశించారు. మండలంలో గృహ నిర్మాణాల పురోగతి బాగా ఉందని గృహ నిర్మాణ శాఖ అధికారులను, ఇంజినీరింగ్ అసిస్టెంట్లను కలెక్టర్ అభినందించారు. పంచాయతీ రాజ్ ప్రాధాన్యత భావనాల నిర్మాణాలపై పంచాయతీ రాజ్ అధికారులను కలెక్టర్ ఆడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గురువారం గ్రామ దర్శిని కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామ దర్శిని కార్యక్రమంలో 70 మంది జిల్లా అధికారులు రేపు గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితులు, అవసరమైన మౌలిక సదుపాయాలు పరిశీలించి నివేదికలు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణ మూర్తి, జాయింట్ కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్,చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని,డి ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, గృహ నిర్మాణ శాఖ పి.డి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.విజయమ్మ,తహసీల్దార్ అశోక్ వర్ధన్ పాల్గొన్నారు.

చక్కెర ఫ్యాక్టరీ కార్మికులకు చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - వేమూరు : జంపని చక్కెర కర్మాగార కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఇచ్చిన మాట ప్రకారం చర్యలు తీసుకున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగ నాగార్జున అన్నారు. బుధవారం స్థానిక జంపని చక్కెర ఫ్యాక్టరీలో కార్మికులకు అందించాల్సిన వేతన బకాయిలకు సంబంధించి మొదటి విడతగా రూ.3.60 కోట్లు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చక్కెర కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాలను వేడుకొన్నారని, గత ప్రభుత్వం ఫ్యాక్టరీ కార్మికులను పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్మికుల సమస్యలపై స్పందించి వేతన బకాయిల చెల్లింపుకు అంగీకారం తెలిపారని,అందులో మొదటి విడతగా నిధులు మంజూరు చేసినట్టు గుర్తుచేశారు. ఈ ప్రాంత వాసులకు ఉపాధి కల్పించే పరిశ్రమను గాని, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఫ్యాక్టరీ ఎండి చంద్రశేఖర రావు మాట్లాడుతూ చెక్కర కార్మికులకు వేతన బకాయిలు 13 కోట్ల రావాల్సి ఉందన్నారు. అందులో మొదటి విడతగా 3.60 కోట్లు మంజూరు చేశారని వాటిని కార్మికులకు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యల్లమాటి మోహన్రావు,గ్రామ సర్పంచి మరియమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు,చందోలు డేవిడ్ విజయ్ కుమార్,మాజీ ఎంపీపీలు దాసరి ముత్తయ్య, బొలిశెట్టి ప్రభాకర్ రావు,కార్మిక సంఘం నాయకులు బసివ రెడ్డి,పాల్ ప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.

కారంచేడు బాధితులకు భూములు పంచాలి

- కలెక్టర్‌ని కలిసిన కారంచేడు బాధిత విజయనగర కాలనీ కుటుంబాలు

విశాలాంధ్ర-వేటపాలెం : కారంచేడు బాధితులు విజయనగర్ కాలనీ చెందిన దళితులకు భూములను అర్హులైన వారికి కేటాయించాలని వేటపాలెంలో జరిగిన జగన్ అన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు విజయనగర కాలనీకి చెందిన దళితులు వినతిపత్రం అందజేశారు. కారంచేడు ఘటన జరిగిన సందర్భంలో కొందరికి ఒక్కొక్క కుటుంబానికి అర ఎకరం చొప్పున భూమి ఇచ్చారని చదువుకున్న వాళ్లు ఉన్న కుటుంబాల్లో ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇచ్చారన్నారు. మరికొందరు ఎలాంటి వ్యక్తిగత లబ్ది పొందలేని వారిని దృష్టిలో పెట్టుకుని 62.06ఎకాల భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు. ప్రస్తుతం ఆ భూమి ఇసుక అక్రమార్కుల చెరలో ఉందని భూమిలో ఇసుకను యథచ్చగా తవ్వేస్తున్నారన్నారు. గ్రామ పెద్ద తేళ్ల దేవదానం మాట్లాడుతూ ఉమ్మడి భూమి విషయంలో తమకు న్యాయం చేయాలంటూ కాలనీ వాసులు గత 25సంవత్సరాలుగా అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని 1985లో కారంచేడులో అగ్రవర్ణాల దాడిలో గాయపడిన మాదిగలకు పునరావాసం కింద చీరాల మండలంలో 436మందికి ఇల్లు కట్టింట్టించారన్నారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో గొర్రెపాటి వందనం,తెళ్ళ మార్క్,నూనె బుజ్జి,నూనె పాపయ్య, దుడ్డు పేరయ్య,నూనె పాపయ్య, కొమ్మూరి మదన్ బాబు, తెళ్ళ ఎలేషా, తెళ్ళ సంసోన్,గద్దల సింగయ్య,గుడిమెట్ల అజయ్ బాబు,వంటరి మార్తమ్మ, వంటరి శారమ్మ ,కొమ్మూరి లైమన్, చుండూరి రాయలమ్మ ,గొర్రెపాటి నాగ శివ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

విశాలాంధ్ర - రేపల్లె : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలంగా, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని రెవెన్యూ డివిజనల్ అధికారిని హేళ షారోన్ తెలిపారు. స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హేల షారోన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఆయన ఆత్మ త్యాగఫలంతో దేశంలోనే మొట్టమొదటి భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందన్నారు.తెలుగు భాషను మాట్లాడే ప్రజలను కలుపుకొని ఆంధ్ర రాష్ట్రం అవతరించిందన్నారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ఆంధ్రులు అసాధారణమైన ప్రతిభ, అచంచలమైన సంకల్పం,దృఢమైన పట్టుదలతో విభిన్న రంగాలలో తమదైన ముద్ర వేశారన్నారు.

మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు టీవీ వితరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో స్థానిక రైలుపేటలోని పార్క్ వద్ద ఉన్న మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో రోటరీ క్లబ్ నూతన సభ్యులు తోట కృష్ణ సహకారంతో టీవీని బహుకరించినట్లు రోటరీ క్లబ్ కార్యదర్శి కోళ్ళపూడి ఉపేంద్ర గుప్తా తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కోశాధికారి వేజండ్ల శ్రీనివాసరావు, సీనియర్ రోటరీ సభ్యులు హరిబాబు, రామ సుబ్బారావు, రమేష్ బాబు, కొల్లా శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, కొత్త ప్రసాద్ ,స్కూల్ హెచ్ఎం,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపీపీ చిన పోతుల హరిబాబు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రములు ఏర్పడటానికి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ ముఖ్య కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాధాకృష్ణ,ఎం.ఈ.ఓ నిరంజన్,ఈ.ఓ.ఆర్డి శరత్ బాబు, ఏ.ఓ రజని కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరణం బలరాం పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : చీరాలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుపుతున్న యువ రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రదాత,చీరాల శాసన సభ్యులు కరణం బల రామకృష్ణ మూర్తి జన్మదిన శుభాకాంక్షలని డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి జన్మదినం సందర్భంగా బుధవారం చీరాలలో రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయం జీడిపప్పుమాలతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించి డాక్టర్ తాడివలస దేవరాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ నరేష్, మురళి, కసా రాజశేఖర్ రెడ్డి,బూదటి వెంకటేష్, బొబ్బఅంజిబాబు, నరేంద్ర,శ్రీకాంత్, ఏ.నరేంద్ర,ఖాజా, సుమన్, అనిల్,బాబీ, కామాక్షి కేర్ హాస్పటల్ సిబ్బంది, పేరాల యూత్ పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - వేమూరు : నవంబర్ 1న తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కొమ్మూరి కిషోర్ పేర్కొన్నారు.బుధవారం వేమూరులో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేమూరులోని మెయిన్ రోడ్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ కోసం కృషి చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహనీయులను స్మరించుకోవడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొలి శెట్టి ప్రభాకర్ రావు,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరు గాంధీ, తాళ్లూరు శ్రీనివాసరావు, కొమ్మూరు రమణ, గణేష్, కొలిపాకుల శివశంకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారకుడు శ్రీరాములు

విశాలాంధ్ర - చీరాల : భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారకుడు, మహాత్మా గాంధీ బోధించిన సత్యము,అహింస,అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు సర్వసెట్టి సుబ్బరామయ్య అన్నారు.చీరాల శాఖా గ్రంథాలయంలో ఆంధ్ర రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ధనమ్మ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి శ్రీ రాములని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ జి హరిప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : జగనన్న భూ రక్ష, భూహక్కు పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మల్లి కార్జునరావు తెలిపారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ దేశంలోనే 125 సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవతో,సాహసోపేతంగా భూముల రీ సర్వే కార్యక్రమం జరుగుతుందన్నారు.భూ సర్వేలో భాగంగా రైతులకు సంబంధించిన భూముల వివరాలను వారి సమక్షంలోనే కొలిచి బార్కోడ్‌తో రూపొందించిన సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో 1906లో బ్రిటిష్ వారు రూపొందించిన ఆర్.ఎస్.ఆర్ రికార్డు ప్రకారం సర్వే జరిగిందన్నారు.2021లో ఇప్పుడు జరుగుతున్న భూ సర్వే క్యూఆర్జీఎస్ సాఫ్ట్ వేర్‌తో ఆధునిక పద్ధతుల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.భూహక్కు పత్రాన్ని రైతులు తీసుకోవాలని సూచించారు.హెలికాప్టర్ సాయంతో సర్వే ఫోటోలు తీశారని చెప్పారు.ఒక రైతు తన భూమిని కొలిపించుకొని ఈజీగా హక్కులు పొందవచ్చున్నారు.వాలంటరీలు రైతులకు అవగాహన కల్పించి భూముల రీ సర్వే సక్రమంగా జరిగేందుకు చొరవ తీసుకోవాలని కోరారు.

నీరందక ఎండిపోతున్న పంట పొలాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వర్షాభావ పరిస్థితుల వల్ల పంట పొలాలు ఎండిపోతున్న తరుణంలో అన్నదాతలు చేసేదేమీ లేక వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారు.ఈ పరిస్థితుల నుండి గట్టెక్కెందుకు అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తున్నప్పటికీ ఉపయోగం కనిపించడం లేదని రైతుల వాపోతున్నారు. పంట చివరి దశకు వచ్చే సమయంలో మీరు లేక కళ్ళముందే పొలాలు ఎండిపోతుంటే చేసేదేమీ లేక రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.ఇక కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది.ప్రభుత్వం అందించే అరకొర సాయం ఏమాత్రం సాగడం లేదని అప్పులు తెచ్చి మరి పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితి వస్తుంటే ఏ ఏటికి ఆ ఏడు అప్పు తీరుతుంది లే అని పంట వేయటం చెల్లించలేక మరింత అప్పుల ఊబిలో కూరుకుపోవడం రైతులకు పరిపాటిగా మారింది.పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైతులు పంట విరామం ప్రకటించే పరిస్థితి ఎంతో దూరంలో లేదని పరిశీలకులు వాపోతున్నారు. ప్రభుత్వాలు రైతు కష్టాన్ని గుర్తించి వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించకపోతే అన్నదాతగా పేరు ఉన్న ఆంధ్ర రాష్ట్రం అన్నము రామచంద్రానాల్సిన పరిస్థితులు దాపురిస్తాయని వారు అంటున్నారు.

ఈవీఎం వీవీ ప్యాట్స్ యంత్రాల పరిశీలన ముగిసే వరకు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ఈవీఎం వీవీ ప్యాట్స్ యంత్రాల మొదటిదశ పరిశీలన నూరు శాతం ముగిసే వరకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయపార్టీల నాయకులతో బుధవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్లో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. ఈనేపథ్యంలో ఈవీఎం యంత్రాలు అత్యంత పారదర్శకంగా పనిచేసేలా పరిశీలన జరుగుతుందన్నారు.ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించినప్పటికి నేటివరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. డిసెంబర్ 9వ తేదీ వరకు నూతన ఓటర్లు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లాలో 0.62 శాతంగా నమోదైందన్నారు.జనసంఖ్య ఆధారంగా 2 శాతానికి పెరగాల్సిన అవసరం ఉందన్నారు.గడిచిన 10 నెలల్లో 1,17,517 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.అందులో 62 వేల 547 దరఖాస్తులను పూర్తిగా పరిశీలించామని, మిగిలిన 47,234 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వివరించారు.ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు గడువులోగా పరిశీలించడానికి అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. పూర్తయిన దరఖాస్తులను వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, బీజేపీ నాయకులు రామకృష్ణ,కాంగ్రెస్ నాయకులు బి.రవి,సీపీఎం కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు మాల్యాద్రి,టీడీపీ నాయకులు రామాంజ నేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానా అభివృద్ధికి ఎమ్మెల్యే కోన చేయూత

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని మార్కెట్ వద్ద గల ముస్లిం షాదిఖానా అభివృద్ధికి ఎమ్మెల్యే కోన రఘుపతి చేయూతనందించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన పాల్గొని మాట్లాడుతూ షాదీ ఖానా బాధ్యతలు అంజుమన్ -ఏ - ఇస్లామియాకు అప్పగించినట్లు తెలిపారు. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ద్వారా ప్రభుత్వం నుండ రూ. 25 లక్షలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ ద్వారా మరో రూ. 20 లక్షల ఇస్తామన్నారు. షాదీ ఖానా ఆధునీకరణ నిమిత్తం తన వంతుగా రూ.5 లక్షలు విరాళం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్, వైసీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్, అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని, పెద్ద మసీదు ప్రెసిడెంట్ రహీమ్ జానీ, న్యాయవాది జమురుద్ భాష, సయ్యద్ పీర్, పెరలి శుభాని ముస్లిం సోదరులు, అంజుమన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హాస్పిటల్ ప్రారంభోత్సవంలో కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి : గుంటూరు పట్టణం నగరంపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వికాస్ హాస్పిటల్‌ను బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ప్రారంభించారు. కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య హాజరయ్యారు. కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్ పంపిణీ



విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి మున్సిపాలిటీలో పనిచేసే పారిశుధ్య కార్మికులు,ప్రజారోగ్య సిబ్బందికి నూతన దుస్తులు యూనిఫామ్‌లను మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ అవరణలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ముందుగా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భముగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ దేసు పద్మేష్,వైస్ చైర్మన్-2 కన్నెబోయిన అనంతలక్ష్మీ,వార్డు కౌన్సిలర్‌లు కొమ్మాలపాటి సుధీర్,షేక్ జబ్బార్,కొత్తగొర్ల వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

ఘనంగా ఏపీ అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-అద్దంకి : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగానే తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు అయిందని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు.ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలను బుధవారం అద్దంకిలో ఘనంగా నిర్వహించారు. మెయిన్ బజారులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి కృష్ణచైతన్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని, తెలుగుజాతి ఉన్నంత కాలం ఆంధ్రుల హృదయాల్లో పొట్టి శ్రీరాములు చిరస్థాయిగా నిలుస్తారని కృష్ణచైతన్య అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ,పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలను మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహాత్యాగి పొట్టి శ్రీరాములు అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ మౌనిక, వీఆర్వోలు పాల్గొన్నారు.